క్లుప్తంగా

వైఎస్సార్ బీమా పేదలకు వరం

కంకిపాడు: వైఎస్సార్ బీమా పేదలకు వరమని మంతెన సర్పంచ్ వీరంకి వెంకట రమణ అన్నారు. మంతెనకు చెందిన జి.కిషోర్‌బాబు (30) ఈ నెల 15న గుండెపోటుతో మరణించడంతో బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా సొమ్ము కింద తక్షణ సాయంగా రూ.10 వేలు శనివారం అందజేశారు. ఎంపీటీసీ శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ పటాకుల శ్రీనివాసరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయండి

కంకిపాడు: నిర్మాణ పనులు సమర్థంగా పూర్తవ్వడానికి చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ డీఈ కె.శ్రీనివాస్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షల వ్యయ అంచనాతో నెప్పల్లిలోని హిందూ శ్మశానవాటికలో షెల్టర్ నిర్మాణ పనులు చేపట్టారు. శనివారం మొదలైన పునాదుల పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరిశీలించారు. పరిశీలనలో ఏఈ ఎం.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొణతం గిరిధర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

పెనమలూరు: కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన సంతోష్‌కుమార్, భరత్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్ శనివారం అభినందించారు.

ఉచిత వైద్యశిబిరం

పెనమలూరు: కానూరు సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చినఅవుటుపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి ఆధ్వర్యాన నిర్వహించిన వైద్య శిబిరంలో ఉపాధ్యాయులు, స్టాఫ్, విద్యార్థులకు ముక్కు, చెవి, గొంతు, రక్త పరీక్షలు చేశారు. డాక్టర్ జాస్మిన్ సుల్తానా, కన్వీనర్ శశికళ, ప్రిన్సిపాల్ మనోజ్‌కర్మాకర్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలని వినతి

గన్నవరం: కోనాయి చెరువు వద్ద డంపింగ్ యార్డుకు స్థలం కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరావు మాట్లాడారు. వామపక్ష నేతలు జోషి, ఉదయ్ కుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వేగంగా అంతర్గత రోడ్ల అభివృద్ధి



ప్రొద్దుటూరు బీసీ కాలనీలో తారురోడ్డుగా అభివృద్ధి చెందిన కాలువకట్ట రోడ్డు



నిర్మాణం పూర్తైన సిమెంటు రోడ్డు

- మారుతున్న ప్రొద్దుటూరు బీసీ కాలనీ రూపురేఖలు
- సిమెంటు రోడ్లుగా అంతర్గత దారులు
- కాలువకట్ట రోడ్డు పటిష్టం

కంకిపాడు: ప్రొద్దుటూరు బీసీ కాలనీలో అభివృద్ధి చకచకా జరుగుతోంది. కాలనీలో అంతర్గత రోడ్ల పనులు వేగంగా సాగుతున్నాయి. అధ్వానంగా ఉన్న రహదారుల స్థానంలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పల్లపు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడ్డ కాలనీ వాసులు రోడ్ల నిర్మాణ చర్యలతో ఊరట పొందుతున్నారు.

మండలంలోని ప్రొద్దుటూరు గ్రామ పంచాయతీ పరిధిలో రెండు దశాబ్దాల క్రితం హైస్కూల్ వెనుక ప్రాంతంలో భూములను సేకరించి 190కిపైగా నివేశన స్థలాలను పేదలకు కేటాయించారు. గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఈ కాలనీలో నివేశన స్థలాలను అందించారు. దాదాపుగా ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. అయితే గతంలో చిన్నపాటి వాన కురిసినా రహదారుల్లో నీరు నిలిచిపోయి రాకపోకలు సజావుగా సాగక ప్రజలు ఇబ్బందులు పడ్డ పరిస్థితి. రోజుల తరబడి ఇళ్ల చుట్టూ మురుగు నిలిచి దోమలు విజృంభించి కంటిపై కునుకు లేక అవస్థలు పడ్డారు. గత స్థానిక సంస్థలు మౌలిక వసతుల కల్పన చేశారు. అయితే అంతర్గత రహదారుల సమస్య అపరిష్కృతంగా మిగిలింది. దీనికి తోడు కాలనీకి ఆనుకుని ఉన్న పంట కాలువకు నీరు ఎక్కువగా విడుదలైతే ఆ నీరు తూముల ద్వారా కాలనీలోకి ప్రవేశించి మురుగెత్తిపోయి ఇబ్బందులు పడుతూ ఉండేవారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పనులు త్వరితగతిన సాగుతున్నాయి. పంచాయతీ సాధారణ నిధులు రూ.12 లక్షల వ్యయ అంచనాతో గతంలో మూడు రహదారులను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేశారు. తాజాగా మరో మూడు అంతర్గత రహదారులను రూ.13.50 లక్షల వ్యయ అంచనాతో పటిష్టంగా, విశాలంగా నిర్మించారు. వీటితో పాటు మరో మూడు రోడ్లను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేయడానికి పంచాయతీ పాలకవర్గం రూ.12 లక్షలతో అంచనాలను రూపొందించింది. నిధులు మంజూరు కాగానే మరో మూడు రోడ్లకు మోక్షం లభించనుంది. ఎస్సీ కాలనీ నుంచి బీసీ కాలనీ చివరి వరకూ ఉన్న రోడ్డును పంచాయతీ సాధారణ నిధులు రూ.4 లక్షలు, గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 4 లక్షలతో అభివృద్ధి చేశారు. కాలువ కట్ట అంచులను పటిష్టపరిచారు. రహదారుల అభివృద్ధితో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే మరింత సౌకర్యంగా ఉంటుందని కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



విద్యార్థులకు మట్టి వినాయకుని విగ్రహాలను అందిస్తున్న ఏపీఎన్‌జీసీ డైరెక్టర్ స్రవంతి

రామవరప్పాడు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఏపీఎన్‌జీసీ) డైరెక్టర్ స్రవంతి అన్నారు. విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఓజోన్ డేను పురస్కరించుకుని విద్యార్థులచే మట్టి వినాయక ప్రతిమల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ రాను రానూ పర్యావరణం కాలుష్యంగా మారడంతో ఓజోన్ పొర దెబ్బతింటుందన్నారు. ఓజోన్ పొరను రక్షించుకోకపోతే క్లోరో ఫ్లోర్ కార్బన్ వల్ల జీవరాశులకు ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. అనంతరం మట్టి వినాయకుని విగ్రహాలను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జీసీ కోఆర్డినేటర్ మంజులత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓజోన్‌ను కాపాడుకుందాం

పెనమలూరు: పర్యావరణ పరిరక్షణకు ఓజోన్‌ను ప్రతి ఒక్కరూ కాపాడుకోవడానికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ రాజశేఖర్ అన్నారు. చోడవరం ఎంపీయూపీ పాఠశాలలో శనివారం ఓజోన్ దినోత్సవం ఘనంగా చేశారు. ఓజోన్ ప్రాధాన్యాన్ని తెలుపుతూ '3' ఆకారంతో విద్యార్థులు మానవహారం చేశారు. విద్యార్థి లీలావర్ధన్ రూపొందించిన ఓజోన్ కాపాడుకుందాం నమూనా ఆకట్టుకుంది. విద్యార్థులు మట్టితో వినాయకుడి విగ్రహాలు తయారు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఇమ్మానుయేలు, బి.మౌలాలి, జి.రామకృష్ణ, యోగానందరావు, రాఘవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏజీఅండ్‌ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరామ్ అన్నారు. ఓజోన్ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, అధ్యాపకులు గిరిప్రసాద్, కిషోర్, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ రూరల్: సూర్యుడి నుంచి వెలువడుతున్న ప్రమాదకరమైన కిరణాల నుంచి మానవాళిని సంరక్షిస్తున్న ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావు తెలిపారు. బాపులపాడు మండలం రేమల్లేలోని జెడ్పీ హైస్కూల్లో ఓజోన్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ – మానవాళి బాధ్యత' పై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ఓజోన్ అనే ఆంగ్ల అక్షర క్రమంలో ప్రదర్శన చేశారు.

జూనియర్స్ ఫుట్‌బాల్ పోటీలకు హెచ్‌ఎంకే క్రీడాకారులు



ఎంపికైన క్రీడాకారులతో హెచ్‌ఎంకే డైరెక్టర్ వసంత్‌కుమార్, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్

కంకిపాడు: జాతీయ స్థాయి జూనియర్ ఫుట్ బాల్ పోటీలకు గోసాల హెచ్‌ఎంకే పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల డైరెక్టర్ ఆర్.వసంత్‌కుమార్, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ శనివారం ప్రత్యేకంగా అభినందించారు. వారు మాట్లాడుతూ ఈనెల 14న ఈడుపుగల్లులో అంతర్రాష్ట్ర నైన్ ఏ సైడ్ జూనియర్స్ ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారన్నారు. పోటీల్లో జిల్లా తరపున పాల్గొన్న క్రీడాకారుల్లో తమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న షేక్ సిద్ధిక్, కె.లోకేష్ ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారన్నారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వీరిద్దరూ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారని వివరించారు. శిక్షణ ఇచ్చిన పీఈటీ కోమటిగుంట రాజును అభినందించారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ స్థాయి పోటీలకు గోసాల హెచ్‌ఎంకే పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఆర్.వసంత్‌కుమార్, ప్రిన్సిపాల్ సుక్‌మిత్ కౌర్ శనివారం అభినందించారు. వారు మాట్లాడుతూ పెనమలూరు మండల స్థాయి పోటీల్లో అండర్–14, అండర్–17 విభాగాల్లో రాణించారన్నారు. అండర్–14 వాలీబాల్‌లో టి.మనోజ్, పి.సోహిత్, షేక్ కలాం, బాల్ బ్యాడ్మింటన్‌లో షేక్ యాజీర్, టి.పవన్, అండర్–17 వాలీబాల్‌లో ఎం.రాంచరణ్ తేజ, కె.విష్ణువర్ధన్ నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఎంపికయ్యారని వివరించారు.

గ్రామ సచివాలయాలు దేశానికే ఆదర్శం



పెరికీడు గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నగేష్, ప్రజాప్రతినిధులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు గ్రామ గ్రామాన సచివాలయాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని బాపులపాడు ఎంపీపీ యర్రగొర్ల నగేష్ అన్నారు. బాపులపాడు మండలం పెరికీడులో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని సర్పంచ్ పల్లపోతు జాన్‌ప్రకాష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవానితో కలిసి ఎంపీపీ నగేష్ ప్రారంభించారు. మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సాకారం చేశారని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రజలకు కావాల్సిన అన్నిరకాల సేవలు ఆ గ్రామంలోనే అందుబాటులోకి తెచ్చారన్నారు. పెరికీడు గ్రామ సచివాలయం నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందించిన దాతలు తెర్లి రామ్మోహనరావు, శివగౌరీ దంపతులను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ పండు రాణి, ఉప సర్పంచ్ మజ్జి దీవెన కుమార్, పీఏసీఎస్ చైర్మన్లు చిన్నాల సత్యగణేష్ బాబు, మూల్పూరు ప్రభుకాంత్, వైఎస్సార్ సీపీ నాయకులు నక్కా బాబు, పండు నాగార్జున, యర్రంశెట్టి రామాంజనేయులు, పంచాయతీరాజ్ ఏఈ డి.జయరాజు పాల్గొన్నారు.

వేధింపుల భర్తపై కేసు

పెనమలూరు: భార్యను వేధిస్తున్న భర్తపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శిగా ఎండీ ఇంతియాజ్‌బేగం పని చేస్తోంది. ఏడేళ్ల క్రితం టి.మురుగేష్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు సంతానం. భర్త ప్రైవేటు ఉద్యోగి. భర్త మురుగేష్ భార్యను కట్నం తీసుకు రావాలని వేధించసాగాడు. భార్యపై అనుమానం పెంచుకుని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పెట్టసాగాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు భర్తపై కేసు నమోదు చేశారు.

ఈఓపీఆర్డీగా కిరణ్మయి

ఉయ్యూరు: ఉయ్యూరు ఈఓపీఆర్డీ(పంచాయతీ విస్తరణాధికారి)గా కిరణ్మయి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన పీవీఎస్ మైథిలికి కంకిపాడుకు బదిలీ కావటంతో ఈ స్థానం ఖాళీగా ఉంది. నూజివీడు డీఎల్‌పీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కిరణ్మయి ఉద్యోగోన్నతిపై ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయానికి ఈఓపీఆర్డీగా బదిలీపై వచ్చారు. శనివారం ఆమె కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విమాదేవి, సిబ్బంది అభినందించారు.

గ్రంథాలయంలో అందుబాటులోకి జిరాక్స్

గన్నవరం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని గ్రేడ్–1 గ్రంథాలయంలో జిరాక్స్ మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అందజేసిన నూతన జిరాక్స్ మిషన్‌ను శనివారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయలను గ్రంథాలయంలో కల్పిస్తున్నట్లు చెప్పారు. వీరికి అవసరమైన కాపీలను తీసుకునేందుకు వీలుగా జిరాక్స్ మిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రంథాలయ ఇన్‌చార్జ్ దొండపాటి బాబూరావు, బీడీసీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కంపెనీ వద్ద నిరుద్యోగుల ఆందోళన

పెనమలూరు: కానూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ వద్ద నిరుద్యోగులు శనివారం రాత్రి ఆందోళన చేశారు. కానూరు సిరీస్ కంపెనీ ఎదురుగా రోటోమేకర్ సాఫ్ట్‌వేర్ కంపెనీని కొద్ది కాలం క్రితం పెట్టారు. సాఫ్ట్‌వేర్ చదివిన నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని కంపెనీ ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి దాదాపు 120 మంది నిరుద్యోగులు మొదటి బ్యాచ్‌గా ఈ కంపెనీలో శిక్షణకు చేరారు. దీనిలో చేరేవారు రూ.లక్ష ఫీజు చెల్లించాల్సి ఉంది. శిక్షణార్థులు పలు దశలుగా ఫీజులు చెల్లించారు. ఆరునెలల శిక్షణ పూర్తి చేసిన తరువాత కంపెనీ యాజమాన్యం ప్లేస్‌మెంట్స్ చూపలేదు. దీంతో శిక్షణ పొందిన వారు కంపెనీ ఎదుట శనివారం రాత్రి ఆందోళనకు దిగారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారటంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. కంపెనీ యాజమాన్యం వచ్చి వ్యవహారం సెటిల్ చేస్తామని తెలపడంతో నిరుద్యోగులు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులు



విజ్ఞాన్‌భారత్ పాఠశాలలో చవితి వేడుకలు

గన్నవరం: పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మట్టి వినాయకులను మాత్రమే పూజించాలని రాష్ట్ర అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎస్. కల్పన పిలుపునిచ్చారు. మండలంలోని దావాజిగూడెం జెడ్పీ హైస్కూల్లో శనివారం ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులతోనే మట్టి వినాయకులను తయారు చేయించి తల్లిదండ్రులకు అందజేశారు. ఎంఐఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఐమేశ్వరరావు, ఎస్‌సీఈఆర్‌టీ అధ్యాపకురాలు అరుణ, పాఠశాల హెచ్‌ఎం రజినికుమారి, ఎన్‌జీసీ కోఆర్డినేటర్ కొమరగిరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

గన్నవరం: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పందిళ్ల వద్ద తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సీఐ పి. కనకారావు నిర్వాహకులకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం గణపతి ఉత్సవాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గణపతి ఉత్సవాల నిర్వహణ కోసం తప్పనిసరిగా పోలీస్, విద్యుత్, గ్రామ పంచాయతీ, అగ్నిమాపక శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉత్సవ శిబిరాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఉత్సవ శిబిరాల వద్ద అగ్నిమాపక నియంత్రణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే విగ్రహాలను నిమజ్జనం చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా చవితి వేడుకలు

పెనమలూరు: పోరంకిలో శనివారం ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా చేశారు. గ్రామంలోని విజ్ఞాన్ భారత్ పాఠశాలలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు పూజలు చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వినాయకుడికి పూజలు చేసి స్వామివారిని ఊరేగించారు. మట్టి వినాయకుడి ప్రతిమలతో పండగ చేసుకోవాలని ప్రొఫెసర్ కొడాలి రామశేషాద్రిరావు అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

నున్న(విజయవాడరూరల్): ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు వికాస్ కళాశాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు నున్న జెడ్పీ స్కూల్ విద్యార్థులు 21 మందిని ఎంపిక చేసినట్టు ప్రధానోపాధ్యాయుడు వి.భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 13న నున్న హైస్కూల్ ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి కృష్ణా జిల్లా జట్ల ఎంపిక కోసం సెలెక్షన్స్ నిర్వహించారు.

అందులో అండర్14, 17 బాలుర, బాలికల విభాగాల్లో నున్న హైస్కూల్‌కు చెందిన 50 మంది పాల్గొనగా 21 మంది జిల్లా బాలుర, బాలికల జట్లకు ఎంపికయ్యారు. ఈ నెల 21వ తేదీ నుంచి 23 వరకు నున్న జెడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో వికాస్ కళాశాలలో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీలు జరగనున్నాయి. ఆ పోటీల్లో నున్న విద్యార్థులు ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించనున్నట్టు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో రెజ్లింగ్ పోటీలకు ఎంపిక చేశామని వెల్లడించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్లు టి.విజయవర్మ, టి.శ్రీలతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఎంపికైన విద్యార్థుల వివరాలు

అండర్14 బాలురు: డి.సంతోష్, పి.లక్ష్మీపవన్,

అండర్14బాలికలు: టి.చిట్టెమ్మ, టి.స్నేహలత, పి.దీపిక, జి.శైలజ, కె.కావ్య, ఎ.మేఘన ఉన్నారు.

అండర్ 17 బాలురు: ఎస్‌కే బడే సాహెబ్, జి.అమర్ సుభాష్, టి.శ్యామ్, టి.రాజమౌళి, జి. హరీష్, డి.రామ్‌చంద్ శ్రీతేజశ్వర్, ఐ.అఖిల్, ఎం.భరత్ లోకేష్ జి. కార్తీక్ ఉన్నారు.

అండర్ 17 బాలికలు: ఎస్.లిఖిత, కె.పల్లవి, బి.హర్షిత, డి.కార్తీక ఉన్నారు.

యువతి అదృశ్యం

పెనమలూరు: కానూరులో యువతి అదృశ్యం కావడంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరు శివాలయానికి చెందిన ఎం.వాసు కుటుంబం నివసిస్తోంది. అతని కుమార్తె (17) ఇటీవలే ఇంటర్ పూర్తి చేసి ఇంట్లో ఉంటుంది. యువతి తరచుగా ఫోన్‌లో మాట్లాడుతుండటంతో కుటుంబ సభ్యులు మందలించారు. ఈ నెల 14వ తేదీ యువతి ఇంటి నుంచి అదృశ్యమైంది. తండ్రి వాసు ఇచ్చిన ఫిర్యాదుతో కిడ్నాప్ కేసు నమోదు చేశారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఆర్ఏసిపిసి-1, మొదటి అంతస్థు, కె.కె.టవర్స్, బెంజి సర్కిల్ దగ్గర, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 మరియు సెక్షన్ 13(12)లోని రూలు 3తో కూడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (యాక్టు 54, ఆఫ్ 2002), ప్రకారము సంక్రమించిన అధికారముంతో, ఋణగ్రహీతలకు దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేసి, నోటీసు అందిన 60 దినముల లోపల నోటీసులో పేర్కొనబడిన బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది. [illegible]

ఋణగ్రహీత పేరు	ఆస్తి వివరము మరియు హద్దులు	డిమాండ్ నోటీసు మరియు స్వాధీనత మరియు బకాయి రూ.
I) ఋణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు: 1. శ్రీమతి బాలసాని తారాభాయి, భర్త: డి. సుబ్బారావు, 2. శ్రీ దాసరి పవిత్ర భాస్కర్, తండ్రి: డి. సుబ్బారావు, 3. శ్రీమతి సూర్య దుర్గ ప్రియ, తండ్రి: డి. సుబ్బారావు, డోర్ నెం.42-14-18 [illegible]	యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, ముత్యాలంపాడు, అజిత్‌సింగ్ నగర్, డోర్ నెం.42-15-3, కొత్త అసెస్‌మెంట్ నెం.133818, పాత అసెస్‌మెంట్ నెం.30132/68/2, [illegible]	డిమాండ్ నోటీసు తేది:19-05-2023 స్వాధీనత నోటీసు తేది:14-09-2023 ది.11-05-2023 నాటికి రూ.21,17,193/- [illegible]
II) [illegible]	[illegible]	డిమాండ్ నోటీసు తేది:13-07-2023 స్వాధీనత నోటీసు తేది:14-09-2023 [illegible]
III) [illegible]	[illegible]	డిమాండ్ నోటీసు తేది:09-06-2023 [illegible] స్వాధీనత నోటీసు తేది:14-09-2023 [illegible]
IV) [illegible]	[illegible]	డిమాండ్ నోటీసు తేది:13-07-2023 స్వాధీనత నోటీసు తేది:14-09-2023 [illegible]
V) [illegible]	[illegible]	డిమాండ్ నోటీసు తేది:13-07-2023 స్వాధీనత నోటీసు తేది:14-09-2023 [illegible]

తేది : 14-09-2023 ప్రదేశం : విజయవాడ — అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవదాయ, ధర్మదాయ శాఖ

శ్రీ జగదాంబ సమేత శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానం

ఉయ్యూరు టౌన్ & మండలం, కృష్ణాజిల్లా.

సీల్డ్ టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, ఉయ్యూరు టౌన్ & మండలంలో వేంచేసియున్న శ్రీ జగదాంబ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో వార్షిక శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవములు ది. 15-10-2023 ఆదివారము నుండి ది. 24-10-2023 మంగళవారం వరకు జరుగు సందర్భముగా ఈ క్రింది తెలియపరచబడిన వివరములు సీల్డ్ టెండర్ కొటేషన్లు కోరుట గురించి.

వ.నెం.	వివరములు	కాలము
1.	దేవుని వస్త్రాలు శేషవస్త్రాలు 1 సం॥ కాలము	ది. 14-10-23 నుండి ది. 13-10-24 వరకు
2.	పూజా ప్రసాదములు పచారి సామాగ్రి సప్లై చేయుట	ది. 14-10-23 నుండి ది. 13-10-24 వరకు
3.	పూల దండలు, విడి పువ్వుల మాలలు అరటి పళ్ళు తమలపాకులు, కొబ్బరికాయలు సప్లై చేయుట	ది. 14-10-23 నుండి ది. 13-10-24 వరకు
4.	ది. 15-10-2023 నుండి ది. 24-10-2023 వరకు అమ్మవారికి విశేష అలంకారముతో 10 రోజులు వేయుటకు	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
5.	సన్నాయి మేళం	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
6.	లైటింగ్ డెకరేషన్	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
7.	శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్‌లను ఏర్పాటు చేయుట	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
8.	షామియానా మరియు వంటపాత్రలు సప్లై చేయుట	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
9.	ప్రసాదాలు తయారు చేయుట మరియు ప్యాకింగ్ పనివారలను ఏర్పాటు చేయుట	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు
10.	పందిళ్ళు వేయుట	ది. 15-10-23 నుండి ది. 24-10-23 వరకు

పైన కోరిన వివరములకు సీల్డ్ టెండరు కొటేషన్‌లు ది. 28-09-2023 గురువారం లోపున కార్యనిర్వహణాధికారి శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం, ఉయ్యూరు టౌన్, కృష్ణాజిల్లా వారికి సీల్డు కవర్‌లు పంపవలసినదిగా తెలియజేయడమైనది. మిగిలిన వివరములు ఆలయ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనగలరు. ఫోన్ నెం. 81434 49999, 98483 33915, 94410 61744

ఉయ్యూరు, 16-9-23 — ఇట్లు, కార్యనిర్వహణాధికారి, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

తేలప్రోలు బ్రాంచి, కృష్ణా జిల్లా.

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది : 11-09-2023 ప్రదేశం: తేలప్రోలు — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా